# 2

# చరిత్ర గ్రంథము

*ప్రారంభమునకు: చరిత్ర గ్రంథాలవలె అపొస్తలుల కార్యముల గ్రంథం కూడా పాత నిబంధన చరిత్ర గ్రంథంవంటిది. ఇందులో వృత్తాంతాలు ఎన్నో కనబడతాయి. అపొస్తలుల కార్యములులోని వాక్యభాగాన్ని వ్యాఖ్యానించునప్పుడు, "దేవుడు తన సంఘానికి సంబంధించి ఏదైనా విషయాన్ని బయలుపరుస్తున్నాడా?" అని మనం చూడాలి.*

## పరిచయం

అపొస్తలుల కార్యముల గ్రంథంలో సంఘం ఎలా ప్రారంభమయింది, ఎలా ఎదిగింది, ఎలా వ్యవస్థీకృతమైంది, ఎలా సంఘ సభ్యులు అందించే వారు అన్న విషయాలను నేర్చుకుంటాము. అలాగే పరిశుద్ధాత్ముని గురించి ముఖ్య బోధనలను కూడా ఈ గ్రంథంలో చూస్తాము. పరిశుద్ధాత్ముడు ఈ గ్రంథంలో ముఖ్య పాత్ర పోషిస్తుండగా, దీన్ని "అపొస్తలుల కార్యములు" అని పిలువడం కంటే "పరిశుద్ధాత్ముని కార్యముల" గ్రంథంగా పిలవాలని సూచిస్తున్నారు. రక్షణ మార్గ బోధన ఇందులో కనబడుతుంది. మారుమనస్సు గురించి ఇది ఎన్నో ఉదాహరణలను యిస్తుండగా, దేవుని మహా ఆజ్ఞను సంఘం ఎలా అనుసరించింది అన్న విషయం ఇందులో కనబడుతుంది.

### గ్రంథకర్త, కాలం, గ్రహీతలు

క్రైస్తవ్యం ఆరంభమును గురించిన రెండు గ్రంథాల్లో అపొస్తలుల కార్యములు రెండోది. (మొదటిది లూకా.) ఇది ప్రభుత్వ అధికారియైన థెయోఫిలాకు వ్రాయబడింది (అపొస్తలుల కార్యములు 1:1), లూకా మరియు అపొస్తలుల కార్యములు నిస్సందేహంగా ఒకరికి ఉద్దేశించినా ఇవి ఎంతోమందిని ఉద్దేశించి వ్రాయబడినవి. ఇది క్రీ.పూ. 62లో పౌలు రోమా చెరసాలలో రెండు సంవత్సరాలు గడిపిన పిమ్మట (అపొస్తలుల కార్యములు 28:30, 31) వ్రాయబడింది.

లూకా మరియు అపొస్తలుల కార్యముల రచయిత అన్యుడైన వైద్యుడు లూకా. అపొస్తలుల కార్యముల గ్రంథంలో "మేము" అను పర్యవసానమును ఉపయోగించుటను బట్టి ఇతడు పౌలుతో ప్రయాణం చేసినవాడు అని అర్థమవుతుంది.

### ఉద్దేశం

లూకా ప్రకారం, అతడు క్రైస్తవ్యపు ప్రారంభం గురించి రెండు సంపుటల చరిత్ర గ్రంథాన్ని వ్రాయదలిచాడు. తద్వారా సత్యమును తన పాఠకులు ఎరిగియుండాలన్నది అతని అభిప్రాయం. అలాగే లూకా మరియు అపొస్తలుల కార్యముల ఉద్దేశాలు కూడా మనకు కనబడతాయి. (1) పౌలు రోములో వాదించుటకు తన నిమిత్తం ఒక చిన్న న్యాయబద్ధ రిపోర్టును

తయారు చేయుటకు లూకా దీనిని వ్రాశాడని కొంతమంది అభిప్రాయం. (2) సంఘ పరిచర్య ఏవిధంగా ఉండేదో, నశించు వారిని రక్షించాలన్న యేసుని సేవా సంకల్పం సువార్త అంతటా విస్తరించుట ద్వారా ఎలా కొనసాగింపబడిందో చూపించడం ఇతని ఉద్దేశం కావచ్చు. రోమా సామ్రాజ్యానికి కేంద్రం అయినా రోములో పౌలు చెరలో ఉండడంతో ఇది ముగుస్తుంది. కాబట్టి ఈ గ్రంథాన్ని "సువార్త యెరూషలేము నుండి రోముకు వెళ్ళడం" అను గ్రంథంగా చూడవచ్చు. (3) ప్రజలు ఎలా రక్షించబడి, సంఘంలో చేర్చబడుతున్నారో చూపించడం ఒక ఉద్దేశం కావచ్చు. (4) ప్రజలందరూ దేవుని రాజ్య వారసులగునట్లు సువార్త అన్ని అడ్డంకులను తొలగించుకుని ఎలా సాగిందో చూపించడం ఒక ఉద్దేశం కావచ్చు. (5) ఈ గ్రంథానికి అనేక ఉద్దేశాలుండవచ్చు. వాటినన్నిటిని "క్రైస్తవుల క్షేమాభివృద్ధి కొరకు" అని చెప్పవచ్చు.[1]

## క్రొత్త నిబంధన చరిత్ర గ్రంథమైన అపొస్తలుల కార్యముల గ్రంథాన్ని వ్యాఖ్యానించడం

1. *మనము వివరణ (వాక్య భాగం మొదటి పాఠకులకు ఏ అర్థాన్ని ఇచ్చింది) మరియు వ్యాఖ్యాన శాస్త్రము (ఈనాటి పాఠకులకు ఏ అర్థానిస్తుంది) మధ్యగల భేదమును చూడాలి.* మనం రెండవ దానిని చేయడానికి మొదటి దానిని నిర్లక్ష్యం చేయకూడదు: వ్యాఖ్యానకర్తలుగా మన మొదటి పని ఏమంటే, అది మొదటి పాఠకులకు ఏ అర్థానిచ్చిందో చూడడం. తరువాత అది మనకు ఈనాడు ఎలా అన్వయించబడుతుందో చూడాలి.

2. *వ్యాఖ్యానం విషయంలో అపొస్తలుల కార్యముల గ్రంథంలో ప్రాముఖ్య విషయం ఏమంటే ఇది వృత్తాంతం అని గుర్తించాలి.* ఒక చారిత్రక వృత్తాంతముగా, ఇది పద్యములు, ప్రత్యేకించి కీర్తనలు ఉదహరింపబడిన కథనం. ఇందులో వాక్య బోధనలు కూడా ఉంటాయి. ఇందులో అపొస్తలుల, సువార్తికుల ఇతరుల ప్రసంగాలున్నాయి. అంతేగాకుండా ఇందులో విధులున్నాయి. రక్షించబడుటకు ఆవశ్యమైన విధులున్నాయి. అయినను ఇది ఇంకను వృత్తాంతమే! గ్రంథంలోని ఏదైనా వాక్యభాగాన్ని అన్వయించుటకు ముందు, మనం వృత్తాంతాన్ని పూర్తిగా అర్థంచేసుకోవాలి. గ్రంథంలో స్థూలంగాను, వాక్యభాగంలోను చెప్పబడిన కథను అర్థంచేసుకోవాలి.

ఇది వృత్తాంతం కాబట్టి, మనం చూస్తున్న వాక్య భాగంలో చెప్పబడిన కథను పరిశీలించాలి. ఇందులోని మెలిక ఏమిటి? ఎవరు ప్రధాన పాత్రలు? అని చూడాలి. బైబిలు వృత్తాంతాలలో దేవుడే ప్రధాన పాత్ర. అపొస్తలుల కార్యములలో తండ్రియైన దేవుడు, యేసు క్రీస్తు, పరిశుద్ధాత్ముడు ఈ వృత్తాంతాలలో కనబడతారు. ఈ కథలో ఏం జరుగుతుంది? ఎవరు, ఎవరికి, ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఏం చేశారు? సంఘటన యొక్క కారణ ఫలితాలేంటి? ఈ సంఘటన గ్రంథ స్థూల ఉద్దేశాలకు ఎలా సంబంధించియుంది అని చూడాలి.

3. *వ్యాఖ్యానించబడు వాక్యభాగం యొక్క నిర్దిష్ట నిర్మాణాన్ని మనం చూడాలి.* అపొస్తలుల కార్యములు 13లో పౌలు అన్యజనులకు ప్రసంగిస్తూ పాత నిబంధన చరిత్రను ఉటంకించాడు కానీ 17వ అధ్యాయంలో అన్యులకు బోధిస్తూ అసలు పాత నిబంధననే ఉల్లేఖించ లేదు. ఎందుకు ఈ తేడా? అపొస్తలుల కార్యములు 13లో పౌలు పిసిదియ అంతియొకయలోని సమాజమందిరములో లేఖనములను నమ్మే యూదులనుద్దేశించి ప్రసంగించాడు. అదే 17వ అధ్యాయంలో, వాక్యం, యూదులను గురించి తెలియని ఏథెన్సు గ్రీకులతో పౌలు

మాట్లాడుతున్నాడు. ఇందులోని నిర్మాణ కూర్పును అర్థంచేసుకోవడం ద్వారా రెండు బోధకుల రెండు బోధనల మధ్య భేదాన్ని చూడగలము. పౌలు తన శ్రోతలననుసరించి మాట్లాడుతున్నాడు.

4. *కథను మనం మొదటి శతాబ్దపు వెలుగులో అర్థంచేసుకోవాలి.* ఉదాహరణకు, మొదటి శతాబ్దంలో యూదులను అన్యులను వేరుచేసిన గొప్ప భేదమును అర్థంచేసుకోలేకపోతే మనం గ్రంథాన్ని అర్థంచేసుకోలేము. అలాగే ఆ కాలంలోని రోమా సామ్రాజ్యం గురించి అర్థంచేసులేకపోతే పౌలు క్రైస్తవ్యమును అప్పీలు చేసుకోవడం, రోమా ప్రయాణాన్ని అర్థం చేసుకోలేము.

5. *ఈ వృత్తాంతంలోనున్న వ్యక్తులు మరియు ఈ వృత్తాంతాన్ని మొదట చదివిన వ్యక్తుల మధ్య భేదాన్ని ఎరిగియుండడం ఈ గ్రంథ వ్యాఖ్యానంలో ఎంతో అవసరం.* ఇందులోని ప్రతి సంఘటనలో రెండు గుంపులు కనబడుతున్నాయి: (1) సంఘటన జరిగినప్పుడు అక్కడనున్న ప్రజలు లేదా కథలోని పాత్రలు మరియు (2) లూకా ఎవరికి దీన్ని వ్రాస్తున్నాడో వారు! దీని మొదటి పాఠకులు. 2వ అధ్యాయంలోని పెంతెకొస్తు దినపు సమాచారాన్ని లూకా ఖచ్చితంగా ఇచ్చాడు. అక్కడ అపొస్తలులున్నారు; పరిశుద్ధాత్ముడు వారి మీదికి కుమ్మరింపబడెను; జనులున్నారు; పేతురు ప్రసంగించాడు; రక్షింపబడుటకు వారు ఏకం చేయాలంటే, వారు పశ్చాత్తాపపడి, మారుమనస్సుపొంది, బాప్తిస్మం పొందాలని పేతురు చెప్పాడు (2:38). ఇవన్నీ లూకా జరిగాయని గ్రంథస్థం చేశాడు. 2వ అధ్యాయాన్ని వ్యాఖ్యానిస్తుండగా, "ఈ సంఘటననుండి తన పాఠకులు ఏం నేర్చుకోవాలని లూకా ఆశించాడు? ఈ సంఘటన మిగతా గ్రంథమునకు ఎలా సంబంధించి యుంది?" అని మనం ప్రశ్నించాలి. *ఈ వాక్యంనుండి ఆదిమ పాఠకులు ఏం నేర్చుకున్నారో* మనం చూడాలి. వారు ఏం నేర్చుకున్నారో, అది ఈ వాక్యం యొక్క అసలు అర్థము.

6. *ఈ గ్రంథంలోని ఏదేని వాక్యం లేదా సంఘటనను గ్రంథ స్థూల ఉద్దేశం వెలుగులో, అలాగే లూకా యొక్క రెండు రచనలయిన లూకా సువార్త మరియు అపొస్తలుల కార్యముల గ్రంథాల వెలుగులో అర్థం చేసుకోవాలి.* లూకా క్రైస్తవ్యపు ఆదిమ చరిత్రను ఎంతో సమకూర్చి కూర్పు చేశాడు. ఆది సంఘ చరిత్రలోని అన్ని సంఘటనలు అతడు సంక్షిప్తం చేయలేదు. మనం వ్యాఖ్యానించునప్పుడు, "లూకా ఎందుకు ఈ సంఘటనను యింత వివరంగా (పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడి) గ్రంథస్థం చేశాడు?" అని; "ఈ వాక్యం గ్రంథం స్థూల ఉద్దేశమునకు ఎలా సంబంధించి యుంది?" అని; "ఇది గ్రంథ నిర్మాణములో ఎలా కూర్చబడియుంటుంది?" అని; "వృత్తాంతం యొక్క ఉద్దేశం ఏమిటి?" అని ప్రశ్నించాలి.

వృత్తాంతానికి సంబంధించి, "ఎందుకు?" అనే ప్రశ్న ఎంతో ముఖ్యమైనది. ఈ ప్రశ్నకు సరైన సమాధానం రాకపోయినను, దీన్ని ప్రశ్నించాలి. ఎందుకు మారుమనస్సు సంబంధ వివరాలు ఇందులో చెప్పబడ్డాయి. అంటే, "తద్వారా ఎలా రక్షించబడాలో ప్రజలు తెలుసుకుంటారు" అని మనం చెప్పగలము. నిజానికి, పరిశుద్ధాత్ముడు లూకాను ప్రేరేపించి ఈ వృత్తాంతాలను గ్రంథస్థం చేయించడానికి గల ఒక కారణం ఇదే! అయితే, లూకా ఈ రెండు గ్రంథాలను క్రైస్తవులకు వ్రాశాడు. అంటే, రక్షణ మార్గం తెలిసినవారు, సువార్తకు లోబడినవారికి ఇది వ్రాశాడు, కాబట్టి దీని ఉద్దేశం మరోటి అయియుంటుంది. ఈ కథలో మారుమనస్సు సంబంధ కథలను ఇవ్వడంలో లూకా ఉద్దేశం ఇది కాక పోవచ్చు. అలాగే

వీటిని చదివేవారికి లూకా చెప్పదల్చిన పాఠం ఇది కాకపోవచ్చు.

లూకా ఈ వృత్తాంతములో ఎన్నో రక్షణ కథలను చేర్చడాన్ని బట్టి “లూకా ఇచ్చిన రక్షణ కథను ఎందుకు చేర్చాడు?” అని మనం చూడాలి. ఇందులో (1) పెంతెకొస్తు దినాన రక్షింపబడడం (2:36–41), సమరయులు (8:12), (3) ఐతియొపియ నపుంసకుడు (8:26–39), (4) సౌలు (9:1–18; 22:6–16; 26:12–20), (5) కొర్నేలు (10:1-48), (6) లూదియ (16:13–15), (7) ఫిలిప్పీ జైలు అధికారి (16:25–34), మరియు (8) కొరింథీయులు (18:8). ఈ వృత్తాంతాలన్నిటిలోనూ సారూప్యంగా కనబడేది ఏమిటి?

ఇందులోని ప్రజల భిన్నత్వం ఎలా ఉందో గమనించారా! యెరూషలేములోని యూదులు: యూదులు ద్వేషించే సమరయులు, మరో దేశానికి చెందిన యూదుడు అనగా యూదా మతాన్ని అవలంబించే అన్యుడైన ఐతియొపియ నపుంసకుడు; సౌలు లేదా పౌలు; అన్యుడైన కొర్నేలి; అన్య స్త్రీ; లూదియ, అన్యుడైన ఫిలిప్పీ జైలు నాయకుడు; గ్రీకులోని ప్రసిద్ధ కొరింథీయులు.

లూకా వీటన్నిటిని చేర్చడం ద్వారా, దేవుని రాజ్యం అందరికీ తెరిచేయుందని, యూదులచేత నిరాకరించబడిన, తృణీకరించబడిన వారికి, అన్యులకు, అందరికి ఇది అందుబాటులో ఉందని చూపిస్తున్నాడు. “ఎందుకు” అని అడగడం ద్వారా లూకా ఏం వ్రాశాడు, ఎందుకు వ్రాశాడు, ఎలా మొదటి పాఠకులు దీన్ని అర్థం చేసుకున్నారు అని అర్థం చేసుకోవచ్చు.

7. *వాక్య భాగాన్ని దాని సందర్భంతో పరిశీలించిన తరువాత, ఇది మొదటి పాఠకులకు ఎలాంటి అర్థాన్నిచ్చిందో చూసిన తరువాత, ఇది ఇప్పుడు మనకు ఎలా అన్వయించబడుతుందో చూడాలి.* సిద్ధాంతిక, ఆచరణాత్మక అన్వయింపునకు ఈ గ్రంథం మంచి ఆధారం. ఎలా బోధించాలి, ప్రజలు ఎలా రక్షించబడాలో తెలుసుకోవాలంటే ఈ గ్రంథం మంచి ఆధారం. మరి ప్రాముఖ్యంగా, ఈ గ్రంథంలోని శక్తివంత, సువార్తిక, సేవా సంఘాన్ని చూసిన తరువాత మనం కూడా ఇటువంటి సంఘం కోసం ప్రోత్సహించబడతాము.

## ఒక వాక్యభాగాన్ని వ్యాఖ్యానించేందుకు
## ఉదాహరణ – అపొస్తలుల కార్యములు 21:17-26

ఈ గ్రంథంలోని వాక్యభాగాన్ని ఎలా వ్యాఖ్యానించాలన్న విషయమై ఉదాహరణగా 21:17–26 వాక్యభాగాన్ని చూద్దాము. పౌలు, యాకోబు మరియు ఇతర పెద్దలను యెరూషలేములో కలుసుకున్నాడు. అన్యులు దేవుని సంఘానికి ఎలా చేర్చబడుతున్నారో చూచి వారు సంతోషించారు. దీన్ని ఒకసారి చూద్దాము,

> “కాబట్టి మేము నీకు చెప్పినట్టు చేయుము మ్రొక్కుబడియున్న నలుగురు మనుష్యులు మాయొద్ద ఉన్నారు. నీవు వారిని వెంటబెట్టుకొనిపోయి వారితోకూడ శుద్ధిచేసికొని, వారు తలక్షౌరము చేయించుకొనుటకు వారికయ్యెడి తగులబడి పెట్టుకొనుము; అప్పుడు నిన్నుగూర్చి తాము వినిన వర్తమానము నిజము కాదనియు, నీవును ధర్మశాస్త్రమును గైకొని యథావిధిగా నడచుకొనుచున్నావనియు తెలిసికొందురు. అయితే విశ్వసించిన అన్య జనులను గూర్చి – వారు విగ్రహములకు అర్పించిన వాటి రక్తమును గొంతు పిసికి చంపినదానిని జారత్వమును మానవలసినదని నిర్ణయించి వారికి వ్రాసియున్నామని చెప్పిరి. అంతట పౌలు మరునాడు ఆ మనుష్యులను వెంట బెట్టుకొని పోయి, వారితోకూడ శుద్ధిచేసికొని,

దేవాలయములో ప్రవేశించి, వారిలో ప్రతివానికొరకు కానుక అర్పించువరకు శుద్ధిదినములు నెరవేర్చుదుమని తెలిపెను" (21:23-26).

ఈ వృత్తాంతములో పౌలు మ్రొక్కుబడి చేసుకుని, యెరూషలేము దేవాలయములో ఒక యూదుల ఆచారాన్ని పాటిస్తున్నట్లు చూస్తాము. అపొస్తలుల కార్యములు 15లో లేక గలతీయలో కనిపిస్తున్న పౌలు యొక్క నియమం మరియు నడవడితో విభేదిస్తుందాం, అక్కడ మోషే ధర్మశాస్త్రమునకు లోబడవలెనని బోధించిన వారిని గట్టిగా వ్యతిరేకించినట్టు, ప్రత్యేకించి, క్రైస్తవులగుటకు అన్యజనులు సున్నతి పొందవలెను అనే బోధను బోధించువారిని వ్యతిరేకించినట్టుగా లేదు. పౌలు తన నియమాన్ని అనుసరించాడు. ఒకవేళ అన్యులు రక్షింపబడుటకు, యూదుల ఆచారాలను అనుసరించుట అవసరమని బోధింపబడకపోతే, పౌలు "అందరికి అన్నివిధముల వాడనైయున్నాను" అన్నట్లు ఆవిధంగా ఉండేవాడు (1 కొరింథీయులకు 9:22). కాబట్టి, యెరూషలేము దేవాలయములో మ్రొక్కుబడి చేసుకోవడం ద్వారా సువార్త పని ఇంకనూ విస్తరిస్తుందనుకుంటే, పౌలు ఆ పనిని సంతోషంగా చేసేవాడు.

"కానీ, ఇందులో రక్త బల్యర్పణ ఉంది. యేసుని బలి ప్రతి రక్త బలులన్నిటిని కొట్టివేసింది" అని ఒకరు అభ్యంతరం చెప్పవచ్చు. ఈ అభ్యంతరమునకు రెండు విధాల సమాధానాలున్నాయి. మొదటిది, అక్కడ రక్తబలి అర్పించబడిందని స్పష్టంగా చెప్పబడలేదు. రెండవది, పాప బలి అనే సాధారణ రక్త బలి కాదు. కొన్నిసార్లు జంతుబలి అర్పణ అనేది పాపపరిహారార్థ బలిగా ఉండదు. దేవున్ని స్తుతించుటకు కృతజ్ఞత బలిగా ఇది ఉంటుంది. అట్టి బలి అర్పించువానికి సంతోషాన్ని కలిగిస్తుంది. కాబట్టి ఇటువంటి విషయాన్ని వ్యాఖ్యానించాలంటే, మొదటి శతాబ్దంలో సంఘం యొక్క పరిస్థితిని, పాత నిబంధనలోని బలులను గురించి యూదులు, అన్యుల విషయంలో పౌలు అభిప్రాయం గురించి అర్థంచేసుకోవాలి.

ఈ వాక్య భాగం నుండి మనం ఏం నేర్చుకుంటాము? ఒక వివరణగా మరియు చరిత్రలోని భాగముగా, పౌలు ఎప్పుడు, ఎందుకు అరెస్టు చేయబడ్డాడో చెప్తుతుంది: అతడు తప్పుడు ఆరోపణలతో, యెరూషలేము దేవాలయంలో ఈ సందర్భంలో అరెస్టు చేయబడ్డాడు. అతడు మరలా ఈ గ్రంథంలో విడుదల కాలేదు. తన యూద సహోదరులను శాంతపరచడానికి పౌలు ఎంతదాక వెళ్ళాడో ఇక్కడ మనకు అర్థమవుతుంది. "యూదులకు యూదునివలె ఉంటిని" (1 కొరింథీయులకు 9:20ఎ) అన్న వాక్యం ఇక్కడ నుండే పుట్టినట్లు కనబడుతుంది. దీన్ని అన్వయించునప్పుడు, "ఏ విధముచేతనైనను, కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధములవాడనైయున్నాను" (1 కొరింథీయులకు 9:22సి) అన్నట్లుగా మనం కూడ పౌలు వలెనుండుటకు మనం సవాలు చేయబడుతున్నాము.

## ముగింపు

ఈ అపొస్తలుల కార్య గ్రంథ వ్యాఖ్యానం ఒక ప్రశ్నను ఇస్తుంది, ఈ గ్రంథంలో మనం చూసే సంఘ మాదిరిని ఎంతవరకు అనుసరించాలి?

పాత నిబంధన వృత్తాంతాలు ధర్మవిధులు కావని మనం గుర్తెరగాలి. అవి ధర్మశాస్త్రం గురించి చెప్తున్నా, కొన్ని సందర్భాలలో ఎటువంటి విధులు అవసరమవుతాయో చెప్తున్నా, అవి ధర్మవిధులు కావు. *అలాగే, అపొస్తలుల కార్యములోని వృత్తాంతాలను దేవుడు ఇట్లాగే చూస్తున్నాడు. ఈ గ్రంథంలో జరిగినది దేవుని అనుమతితో జరిగినా జరుగకపోయినా అది*

*ధర్మశాస్త్రం కాదు!*

అదే సమయంలో, క్రొత్త నిబంధనలో ఇయ్యబడిన "సూత్రాలు," విధానం, "మాదిరి" ద్వారా క్రైస్తవ యుగమంతటిలోనూ సంఘం ఏవిధంగా ఉండాలో అన్న విషయాలు దేవుడు అందిస్తున్నాడని మనం నమ్ముతాము. *క్రొత్త నిబంధనలో పౌలు, ఈ గ్రంథం ద్వారా తన సంఘంపట్ల దేవుని నమూనాను మనం చూడగలుగుతున్నాము.*

కాబట్టి, ఈ గ్రంథమును (అలాగే మిగిలిన క్రొత్త నిబంధన అంతయూ) చదువుతున్నప్పుడు "ఇక్కడ దేవుడు తన సంఘానికి సంబంధించిన ఏదైనా విషయాన్ని చెప్తున్నాడా?" అని పరిశీలించాలి.

ఈ గ్రంథంలోని క్రైస్తవుల స్థానంలో మనలను మనం చూసుకున్నప్పుడు, వారికి ఇయ్యబడిన అదే సూచనలు మనకూ వర్తిస్తాయి. ఒకవేల ప్రజలు దేవునియందు నమ్మికయుంచి, రక్షింపబడుటకు ఏం చేయాలని ప్రశ్నిస్తే, పెంతెకొస్తు దినాన పేతురు సమాధానం మనకు వర్తిస్తుంది: "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి ..." (అపొస్తలుల కార్యములు 2:38).

---

సూచన

[1]D. A. Carson, Douglas J. Moo, and Leon Morris, *An Introduction to the New Testament* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1992), 198.